


# వేతన జీవులకు ఊరట

- నెలకు లక్ష వరకు ఆదాయం ఉన్న వారికి నోట్యాక్స్
- కిసాన్ కార్డుల పరిమితి 3 నుంచి 5 లక్షలకు
- కొత్తగా ధన ధాన్య యోజన పథకం
- కేంద్ర బడ్జెట్‌పై భిన్నాభిప్రాయాలు

(ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి)

కేంద్ర బడ్జెట్‌లో ఈసారి వేతన జీవులకు ఊరట లభించింది. ఎన్నో ఏళ్లుగా ఆదాయ పరిమితిని పెంచాలని ఉద్యోగులు, కార్మికులు ఎదురుచూస్తున్నారు. శని వారం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. వేతన జీవులకు ఊర టనిస్తూ బడ్జెట్‌లో మార్పులు చేశారు. స్లాబ్‌లను మార్చడంతో ఉద్యోగుల్లో సంతోషం వ్యక్తం అవుతోంది. చిన్నతరహా పరిశ్రమలకు బడ్జెట్‌లో ప్రోత్సాహకాలు పొందుపర్చారు.

కేంద్ర మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్‌తో ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ బడ్జెట్‌లో 12 లక్షల రూపాయల వరకు ఆదాయం ఉన్న వాళ్లు ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేకుండా పోయింది. దీంతో జిల్లాలో గల ఇతర ఉద్యోగులతోపాటు సింగరేణి కార్మికులకు ఎంతగానో ఊరట కలిగించనున్నది. అలాగే వ్యవసాయ రంగానికి కూడా ప్రాధాన్యం ఇచ్చారు. ఈ బడ్జెట్‌పై ఆయా రాజకీయ పార్టీల నాయకులు, వర్గాలు భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేశారు.

**● వేతన జీవులకు ఊరట...**

వేతన జీవులకు పన్నుల చెల్లింపుదారులకు కేంద్ర బడ్జెట్ ఊరటను ఇచ్చింది. ఉద్యోగులు, ఆదాయ పన్ను చెల్లింపుదారులు ఈసారి రూ.10 లక్షల వరకు మినహాయింపు లభిస్తుందని భావించగా, ఏకంగా రూ. 12 లక్షలకు పెంచడం గమనార్హం. నెలకు లక్ష ఆదాయం



ఉన్న వాళ్లు ఎలాంటి ఆదాయ పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. అలాగే రూ.3 లక్షల వరకు ఉన్న ఆదాయ పరిమితిని రూ.4 లక్షలకు పెంచారు. రూ.4 నుంచి 8 లక్షల వరకు 5 శాతం, రూ.8 నుంచి 12 లక్షల వరకు 10 శాతం, రూ.12 నుంచి 16 లక్షల వరకు 15 శాతం, రూ.16 నుంచి 20 లక్షల వరకు 20 శాతం, రూ.20 నుంచి 24 లక్షల వరకు 25 శాతం, అంతకు మించితే 30 శాతం ఆదాయ పన్ను వసూలు చేయనున్నారు. ఈ స్లాబ్ రేట్లు కొంత ఉపయోగకరంగా ఉన్నట్లుగా భావిస్తున్నారు.

**● వ్యవసాయ రంగానికి ప్రోత్సాహం**

కేంద్ర బడ్జెట్‌లో ఈసారి వ్యవసాయ రంగానికి ప్రోత్సాహానిచ్చారు. కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా బ్యాం

మిగతా 10వ పేజీలో...




**● పేద పిల్లల కోసం అటల్ టింకరింగ్ ల్యాబ్స్**



పేద విద్యార్థుల కోసం కేంద్ర ప్రభుత్వం ఇన్వెస్టింగ్ ఇన్ పీపుల్ మిషన్ తీసుకొచ్చింది. ఈ పథకంలో రాబోయే ఐదేళ్లలో దేశ వ్యాప్తంగా 50 వేల పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్ ఏర్పాటు చేస్తారు. అన్ని పాఠశాలల్లో ఇంటర్నెట్ సౌకర్యం కల్పించనున్నారు.

**● వ్యవసాయానికి ఊతం**



- కిసాన్ క్రెడిట్ కార్డుల పరిమితి మూడు లక్షల నుంచి ఐదు లక్షల రూపాయలకు పెంపు
- ప్రధాన మంత్రి ధన్ ధాన్య యోజన కింద వెనకబడిన జిల్లాల్లో వ్యవసాయానికి ప్రోత్సాహం
- కందులు, మినుములు కొనుగోలు చేయనున్న కేంద్రం
- పండ్లు, కూరగాయల ఉత్పత్తికి నూతన పథకం
- పత్తి ఉత్పాదకత పెంచేందుకు జాతీయ స్థాయిలో ప్రత్యేక మిషన్



వచ్చే ఐదేళ్లలో దేశవ్యాప్తంగా 75 వేల కొత్త మెడికల్ సీట్లు అందుబాటులోకి రానున్నాయి.



దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో డే కేర్ క్యాన్సర్ సెంటర్లు

జల్ జీవన్ మిషన్ కింద రక్షిత మంచినీరు సరఫరా



బడ్జెట్‌పై అభిప్రాయాలు 10లో..

## పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు నిర్వహించాలి

పెద్దపల్లి కల్చరల్, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అదనపు కలెక్టర్ కలెక్టరేట్ లో ఇంటర్ పరీక్షల నిర్వహణపై అధికారులతో సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ, మార్చి 5 నుంచి మార్చి 25 వరకు ఇంటర్ పరీక్షల నిర్వహణకు జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహిస్తామని, ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ఈనెల 3 నుంచి 22 వరకు జరుగుతాయని పేర్కొన్నారు. జిల్లాలో పరీక్షల నిర్వహణకు అవసరమైన కేంద్రాలను సిద్ధం చేసినట్లు, ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం 23 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని తెలిపారు. ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు 33 కేంద్రాలలో జరిగే విధంగా ఏర్పాట్లు చేశామరు. పబ్లిక్ పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, తాగు నీరు అందించాలని, అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా ఆర్టీసీ బస్సులు నడపాలని, గ్రామీణ ప్రాంతాల్లో అధిక శ్రద్ధ వహించాలని తెలిపారు. పరీక్ష కేంద్రంలో సిసి టీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ప్రశ్న పత్రాల లీకేజీ జరగకుండా చీఫ్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో ఓపెన్ చేయాలని, అధికారులు సెల్ ఫోన్ తీసుకు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతీ పరీక్ష కేంద్రం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ వేణు

## మహిళా సంఘాల అభివృద్ధికి కృషి

కనుకయ్య, ఏపీఎం



ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

**ఆంధ్రజ్యోతి:** మండలంలో ఎన్ని వహిళా సంఘాలు ఉన్నాయి?

**ఏపీఎం:** మండలంలో 934 మహిళా సంఘాలు ఉన్నా యి. ఈ ఆర్థిక సంవత్సరం రూ.42కోట్ల 55 లక్షల ఋణాలు మహిళలకు ఇవ్వవలసి ఉండగా 436 గ్రూపులకు 35కోట్ల 45లక్షలు బ్యాంకుల ద్వారా ఇప్పించాం. మార్చి లోపు ఏడుకోట్ల ఎనిమిది లక్షల రుణాలు బ్యాంకుల ద్వారా ఇవ్వనున్నాం.

**ఆంధ్రజ్యోతి :** సెర్ప్ ఆధ్వర్యంలో ఎన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉన్నాయి.

**ఏపీఎం:** సెర్ప్ ఆధ్వర్యంలో ఐదు కొనుగోలు కేంద్రాలు నిర్వహించాం. వర్షాకాలంలో 41,247 ధాన్యం కొనుగోలు చేశాం. 934 మంది రైతులకు 9కోట్ల 50లక్షల నాలుగు వేలు జమ అయ్యాయి.

**ఆంధ్రజ్యోతి:** మహిళా సంఘాలకు సోలార్ ప్రాజెక్టు యూనిట్లు సెలెక్ట్ చేశారా.

**ఏపీఎం:** సబ్‌స్టేషన్లు ఉన్న వద్ద ప్రభుత్వ భూమి ఎంపిక చేశాం. కాల్వశ్రీరాంపూర్ పాండవుల గుట్ట ప్రాంతంతోపాటు, జాఫర్‌ఖాన్‌పేటలో ప్రభుత్వ భూమి ఎంపిక చేసి రెవెన్యూ అధికారులు ప్రతిపాదన పంపించారు. ప్రభుత్వం ఆదేశాల ప్రకారం సోలార్‌కు మహిళ గ్రూపులను ఎంపిక చేస్తాం.

- కాల్వశ్రీరాంపూర్

## ఆపరేషన్ స్మైల్‌లో 88 మందికి విముక్తి

కోల్‌సిటీ, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): రామగుండం పోలీస్ కమిషరేట్ పరిధిలో ఆపరేషన్ ముస్కాన్, ఆపరేషన్ స్మైల్ ద్వారా 88మంది బాలబాలికలకు విముక్తి కలిగించినట్టు రామగుండం సీపీ శ్రీనివాస్ తెలిపారు. పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో కిరాణాషాపులు, హోటళ్లు, మెకానిక్ షాపులు, వివిధ కంపెనీలో పని చేస్తున్న, రోడ్డుపై బిక్షాటన చేస్తున్న పిల్లలను గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చామన్నారు. కమిషరేట్ పరిధిలో ప్రతి డివిజన్‌లో ఒక ఎస్ఐ, నలుగురు సిబ్బందిని నియమించి తనిఖీలు నిర్వహించామన్నారు. జనవరి 1 నుంచి 31వరకు ఆపరేషన్ స్మైల్ 11 కార్యక్రమంలో 80మందిని గుర్తించామని, పెద్దపల్లి జిల్లాలో 14 మందిని గుర్తించి రెండు కేసులు నమోదు చేసి, నలుగురిని బాల కార్మికుల పాఠశాలలో చేర్పించామన్నారు. మంచిర్యాల జిల్లాలో 66 మందిని గుర్తించి, ఒకకేసు నమోదు చేసి, ఇద్దరిని పాఠశాలలో చేర్పించినట్టు తెలిపారు. బాలల హక్కులను, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ఆపరేషన్ స్మైల్, ముస్కాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఎవరైనా బాలబాలికలను పనిలో పెట్టుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పోలీస్ అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్‌మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్, చైల్డ్ ప్రొటక్షన్ డిపార్ట్‌మెంట్, హెల్త్ డిపార్ట్‌మెంట్లు సమన్వయంగా పని చేస్తూ ఆపరేషన్ స్మైల్‌ను విజయవంతం చేసినట్టు తెలిపారు.

## గెజిటెడ్ అధికారుల సంఘ సర్వసభ్య సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న రవీందర్

పెద్దపల్లిటౌన్, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): గెజిటెడ్ అధికారుల సంఘ సమావేశం జిల్లా అధ్యక్షుడు తూము రవీందర్ పటేల్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. పలు అంశాలను తీర్మానించి రాష్ట్ర అధ్యక్షుడికి పంపించారు. రవీందర్ మాట్లాడుతూ రెండు మూడు రోజుల్లో రాష్ట్రంలో వివిధ జిల్లాలలో అధికారులు, ఉద్యోగులు ఒత్తిడికి గురై గుండెపోటుతో మరణించడంతోపాటు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. ఉద్యోగులు, అధికారులు రకరకాల ఒత్తిడికి గురై కుటుంబ సభ్యులకు దూరమై ఆవేదనకు గురవుతున్నారన్నారు. లెంకల బ్రహ్మానందరెడ్డి, ఎండీ సాజీద్, గండు సురేష్, శంకర్, తదితరులున్నారు.

## గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి



కనగర్తిలో గ్రామస్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయరమణారావు

పెద్దపల్లి రూరల్, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలోని ప్రతీ గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. శనివారం కనగర్తి, కాపులపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటించారు. గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు సమస్యలు లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు. మాజీ ఎంపీటీసీ ఎడెల్లి శంకరయ్య ఎమ్మెల్యేను సన్మానించారు. పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఈర్ల స్వరూప, వైస్‌చైర్మన్ మల్లారెడ్డి, శ్రీనివాస్, తిరుపతిరెడ్డి, రాజయ్య, చింతపండు సంపత్, మల్లేష్, తిరుపతి, ముత్యాల నరేష్, జడల రాజు, పోచాలు పాల్గొన్నారు.

ఎలిగేడు, (ఆంధ్రజ్యోతి): ప్రజల అభీష్టం మేరకు అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. నర్సాపూర్, నారాయణపల్లి, ఎలిగేడు, ధూళికట్ట, బురహన్‌మియాపేట్‌లను ఆయన సందర్శించారు. గ్రామాల్లోని ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రజలు ఎమ్మెల్యేకు స్వాగతం పలికి సన్మానించారు. బురహన్ మియాపేట్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దామోదర్‌రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురికాగా ఆయనను పరామర్శించారు. పార్టీ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర యువజన కార్యదర్శి దుగ్యాల సంతోష్‌రావు, నాయకులు గోపు లక్ష్మారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గోపు విజయభాస్కర్‌రెడ్డి, సింధూజ, వెంకటేశ్వర్‌రావు, నరహరి సుధాకర్‌రెడ్డి, వామన్‌రావు, కాసర్ల మహేందర్, పర్శరాంగౌడ్, తిరుపతిగౌడ్, వెంకటేశ్వర్‌రావు, రంగు శ్రీనివాస్, వెంకటేష్, పుల్లారావు, వెంకటేశ్వర్‌రావు, పాల్గొన్నారు.

## ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

కోల్‌సిటీ, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): రామగుండం కార్పొరేషన్‌లో ప్రజల నుంచే వచ్చే ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని రామగుండం నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి అన్నారు. శనివారం నగరపాలక సంస్థ కార్యాలయంలో పారిశుధ్య విభాగం అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పౌర సేవా కేంద్రంలో దరఖాస్తు యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో, ఫోన్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను జాప్యం చేయకుండా పరిష్కరించి చర్యలు తీసుకోవాలని సూచించారు. మల్కాపూర్‌లో పశువైద్య శాల ఉపయోగంలోకి తీసుకురావాలని, రోజు చెత్తను సేకరించి డంప్ యార్ట్, కంపోస్ట్ యార్డ్, డీఆర్‌సీసీ సెంటర్లకు తరలించాలని సిబ్బందికి సూచించారు. సునీల్ రాథోడ్, నాగభూషణం పాల్గొన్నారు.

## తాగునీటి సరఫరా పనుల పరిశీలన

సుల్తానాబాద్, ఫిబ్రవరి 1: (ఆంధ్రజ్యోతి): సుల్తానాబాద్ పట్టణ ప్రజలకు తాగునీటి సరఫరా చేసే పనులను శనివారం కమిషనర్ నియాజ్ పరిశీలించారు. గట్టేపల్లి సుల్తానాబాద్‌కు సరఫరా అయ్యే పైపుల లీకేజీ పనులను పరిశీలించి మరమ్మతు చేపట్టాలని ఆదేశించారు. అశోక్‌నగర్‌లోని మంచినీటి బావిని పరిశీలించి వేసవిని దృష్టిలో పెట్టుకుని సిబ్బంది ముందు జాగ్రత్తతో ఉండాలన్నారు.

# బాబోయ్ శునకాలు

- కాలనీల్లో స్వైరవిహారం
- వారంలో 20మందికి గాయాలు
- బయటకు రావాలంటేనే జంకుతున్న ప్రజలు...



వీధుల్లో గుంపులు గుంపులుగా తిరుగుతున్న కుక్కలు

కళ్యాణ్‌నగర్, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): రామగుండంలో రోజు రోజుకు కుక్కల బెడద పెరిగిపోతోంది. ఏదో ఒక కాలనీలో పిల్లల నుంచి వృద్ధుల వరకు కుక్కకాటుకు గురతున్నారు. చర్యలు తీసుకోవాల్సిన కార్పొరేషన్ అధికారులు పట్టించుకోవడం లేదు. కుక్కల దాడిలో ఒకే నెలలో పదుల సంఖ్యలో ఆసుపత్రుల పాలయ్యారు. రాత్రి వేళల్లో విధులకు వెళ్లే కార్మికుల వెంట పడుతుండడంతో ద్విచక్ర వాహనాల నుంచి కిందపడి గాయాలపాలవుతున్నారు. ఆయా కాలనీల్లో గుంపులు గుంపులుగా సంచరిస్తుండడంతో చిన్న పిల్లలు పరుగులు తీస్తున్నారు. గత ఏడాది అక్టోబరు 30న రామగుండం మజీద్ కార్నర్‌కు చెందిన సయ్యద్ హైమద్ అనే మూడేళ్ల బాలుడిపై కుక్కలు దాడి చేయడంతో అతనిని హైదరాబాద్‌కు తరలించి మెరుగైన వైద్య చికిత్స అందించారు.

ఈ నెల 14న బాపూజీనగర్‌లో ప్రసాద్ అనే యువకుడిపై దాడి చేసి అతని ముక్కును కొరికాయి. అతడు అపస్మారక స్థితిలోకి చేరుగా అతన్ని కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. అతను ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడ్డాడు. ఈ నెల 15న కళ్యాణ్‌నగర్, అడ్డగుంటపల్లి, రమేష్‌నగర్, ద్వారకానగర్ ఏరియాల్లో శునకం 20మందిని కరిచింది. ఐదుగురు పారిశుధ్య కార్మికులు కుక్కకాటుకు గురయ్యారు. నిత్యం ఏదో ఒక చోట కుక్కల దాడితో ప్రజలు బెంబేలెత్తుతున్నారు.

**రాత్రి వేళల్లో వెంటపడుతున్న కుక్కలు...**

రాత్రి వేళల్లో కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. ఆయా కాలనీల్లో 10 నుంచి 15కుక్కలు గుంపులుగా చేరి వాహనదారులు, నడిచివెళ్లే వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. గనుల్లో విధులు ముగించుకుని ఇంటికి వెళ్లే వారు, రాత్రి పనులకు వెళ్లేవారు మోటార్‌సైకిళ్లపై వెళుతుండగా వారిని వెంబడిస్తున్నాయి. కుక్కలు దాడి చేస్తాయనే భయంతో వాహనాల వేగం పెంచి కిందపడిపోయి ప్రమాదాలకు గురవుతున్నారు.

ఎల్‌బీనగర్‌లో నివాసముండే ఓ హమాలీ కార్మికుడు కూరగాయల మార్కెట్‌లో పనులు ముగించుకుని ఇంటికి వెళుతుండగా కుక్కలు తరమడంతో కింద పడగా తీవ్ర గాయాలపాలై ఆసుపత్రికి తరలించేలా లోగానే మృత్యువాతపడ్డాడు. ఓ వృద్ధురాలిని కూడా కుక్కలు దాడి చేసి చంపాయి. నిత్యం ఈ ఘటనలు జరుగుతున్నా కార్పొరేషన్ అధికారులు మాత్రం స్పందించడం లేదు.

**కుక్కలను తరలించండి...**
**సత్యనారాయణ, స్థానికుడు**



రామగుండం కార్పొరేషన్‌లో కుక్కల బెడద పెరిగిపోయింది. గుంపులు గుంపులుగా వచ్చి దాడి చేస్తున్నాయి. చిన్న పిల్లలపై విచక్షణ రహితంగా దాడి చేస్తున్నాయి. ఎన్నిసార్లు కార్పొరేషన్ అధికారులకు ఫిర్యాదుచేసినా పట్టించుకోవడం లేదు. కొన్ని కుక్కలు చర్మవ్యాధులు సోకి కాలనీల్లో సంచరిస్తున్నాయి. చర్మంపై ఉన్న వెంట్రుకలు ఊడిపోయి రోగులు సోకిన కుక్కలు ఇండ్ల మధ్యలో తిరుగుతున్నాయి. వాటిని గుర్తించి అరికట్టాలి.

## పురుగుల మందుతాగిన వైద్య విద్యార్థిని

- చికిత్సపొందుతూ మృతి
- తోటి పీజీ విద్యార్థిపై అనుమానం..
- మృతురాలి తండ్రి ఫిర్యాదు
- కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నాం: పోలీసులు


ఆర్పిసాహు మృతదేహం

కరీంనగర్ క్రైం, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): కరీంనగర్ శివారులోని ప్రతిమ మెడికల్ కళాశాలలో పీజీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న మెడికో ఆర్పి సాహు (27) రెండు రోజుల కిందట పురుగుల మందు తాగగా చికిత్సపొందుతూ శనివారం మృతి చెందింది. కరీంనగర్‌రూరల్ పోలీసులు, మృతురాలి తండ్రి ఫిర్యాదు వివరాల ప్రకారం.. హైదరాబాద్ నాంపల్లికి చెందిన ఆర్పి సాహు(27) కరీంనగర్ ప్రతిమ మెడికల్ కాలేజీలో పీజీ వైద్య విద్యనభ్యసిస్తోంది. అదే కళాశాలలో పీజీ సివిల్ సర్జన్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఆశిశ్‌తో రెండు నెలల క్రితం గొడవ జరిగింది. ఆ తరువాత కూడా ఎప్పుడూ ఆర్పి సాహును కోప్పడేవాడు. జనవరి 28న ఆశిశ్ తన బ్యాచ్‌కు చెందిన విద్యార్థులకు తనఇంటిలో విందు ఇచ్చాడు. ఈవిందుకు ఆర్పిసాహు మినహా అందరూ హాజరయ్యారు. దీంతో అతడు నీవెందుకు రాలేదంటూ కోప్పడ్డాడు. దీంతో ఆమె ఒంటరిగానే 29న ఆశిశ్ ఇంటికి వెళ్లివచ్చింది. ఆ మరుసటి రోజు జనవరి 30న మధ్యాహ్నం 3గంటల ప్రాంతంలో ప్రతిమ వైద్యకళాశాల హాస్టల్‌లో ఆమె పురుగుమందుతాగింది. వాంతులు అవుతున్నాయని రూమ్‌మేట్ భావనకు తెలిపింది. వాంతులు ఎక్కువ అవటంతో రాత్రి 8గంటలకు ఆమె రూమ్‌మేట్ ప్రతిమవైద్యకళాశాలలో చేర్పించి చికిత్స అందించారు. అనంతరం జరిగిన విషయాన్ని భావన ఆర్పిసాహు సోదరికి ఫోన్‌లో తెలియజేసింది. చికిత్స అనంతరం ఆర్పిసాహు హాస్టల్ గదికి వచ్చింది. మరుసటిరోజు జనవరి 31న ఆర్పిసాహుకు వాంతులు, విరేచనాలు ఎక్కువ య్యాయి. మళ్లీ ప్రతిమ ఆసుపత్రిలో చికిత్సకోసం చేర్పించారు. విషయం తెలుసుకున్న ఆర్పిసాహు తండ్రి, అతని కొడుకు, మరో కూతురు ప్రతిమ ఆసుపత్రికి వచ్చి ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగితెలుసుకున్నారు. మెరుగైనచికిత్స కోసం సాయంత్రం 6గంటలకు కరీంనగర్‌లోని మెడికవర్ ఆసుపత్రిలో చేర్పిం చారు. చికిత్స పొందుతూ శనివారం మధ్యాహ్నం 1:55గంటలకు ఆర్పిసాహు మృతిచెందింది. తన కూతురు ఆత్మహత్యకు ఆశిశ్‌పై అనుమానం ఉందని మృతురాలి తండ్రి రాజేంద్రసాహు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## అప్పుల బాధతో మహిళ ఆత్మహత్య

వీణవంక, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మల్లన్నపల్లి గ్రామానికి చెందిన నామిని ఉమాదేవి(30) అనేమహిళ అప్పులబాధతో ఆత్మహత్య చేసుకుంది. ఎస్ఐ తోట తిరుపతి, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. నామిని ఉమాదేవి-శ్రీనివాస్ దంపతులు మూడేళ్ల క్రితం రూ. 20లక్షలు అప్పు చేసి ఇల్లు కట్టారు. వ్యవసాయ పనులు చేస్తూ జీవిస్తున్నారు. పంట దిగుబడి సైతం సరిగ్గా రాకపోవడంతో అప్పుతీర్చే దారి తెలియకపోవడంతో మనస్తాపానికి గురై ఉమాదేవి పురుగుల మందు తాగి శుక్రవారం ఆత్మహత్యయత్నానికి పాల్పడింది. గమనించిన కుటుంబసభ్యులు వరంగల్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం మృతి చెందింది. మృతురాలు ఉమాదేవి భర్త నామిని శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తిరుపతి తెలిపారు.

## ద్విచక్ర వాహనం ఢీకొని మహిళకు గాయాలు

శంకరపట్నం, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని మక్త శివారులో మహిళను ద్విచక్రవాహనం వెనుకనుంచి ఢీకొట్టడంతో మహిళకు గాయాలు అయినట్లు స్థానికులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మక్త గ్రామానికి చెందిన ఎల్కపల్లి నర్సమ్మ తమ వ్యవసాయబావి వద్ద నుంచి ఇంటికి రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తోంది. శంకరపట్నం మండలం ముత్తారం గ్రామానికి చెందిన బండ పరుశరాములు తన భార్యతో కలిసి ద్విచక్ర వాహనంపై వెళ్తున్నాడు. ప్రమాదవశాత్తు బైక్ అదుపు తప్పి నర్సమ్మను వెనుక నుంచి ఢీకొట్టింది. నర్సమ్మకు గాయాలు కాగా స్థానికులు 108 వాహనం ద్వారా ఆస్పత్రికి పంపినట్లు తెలిపారు.

## గూడు లేక... రాత్రంతా అంబులెన్స్‌లోనే మృతదేహం..


అంబులెన్స్‌లో సంతోష్ మృతదేహం, విలపిస్తున్న భార్య, పిల్లలు

ముస్తాబాద్, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): ఉన్న ఇల్లు కూలిపోగా.. అద్దె ఇంటికి వెళ్లలేక.. రాత్రంతా మృతదేహంతో అంబులెన్స్‌లో గడిపిన హృదయవిదారక సంఘటన ముస్తాబాద్ మండలకేంద్రంలో చోటు చేసుకుంది. ముస్తాబాద్‌కు చెందిన బిట్ల సంతోష్(48) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. స్వంతఇల్లు శిథిలావస్థలో ఉండడంతో కుటుంబంతో కలిసి అద్దె ఇంట్లో ఉంటున్నాడు. శుక్రవారం రాత్రి సంతోష్ పరిస్థితి విషమించడంతో స్థానిక ప్రైవేటుఆసుపత్రికి తరలించగా మృతిచెందాడు. దీంతో అద్దె ఇంటికి తీసుకెళ్లలేక స్వంత ఇంటి వద్దకు మృతదేహాన్ని తీసుకెళ్లారు. అయితే ఇంట్లోకి వెళ్లే పరిస్థితి లేకపోవడంతో రాత్రంతా అంబులెన్స్‌లో మృదేహాన్ని ఉంచారు. పుట్టెడు దుఃఖంతో భార్య, ముగ్గురు పిల్లలు, బంధువులు చలిలో గడిపారు. శనివారం తెల్లావారు జామున కూలిపోయిన ఇంటిని కొంత శుభ్రం చేసి మృతదేహాన్ని ఉంచారు. అనంతరం అంత్యక్రియల కార్యక్రమాన్ని నిర్వహించారు. అంత్యక్రియలకోసం చిట్నేని వెంకటేశ్వర్‌రావు రూ.11 వేలు, మాజీఎంపీపీ జనగామ శరత్‌రావు రూ.5వేలతోపాటు పలువురు దాతలు స్పందించి దాదాపు రూ.40వేలు పోగు చేసి అందించారు.

## అంజన్న సన్నిధిలో భక్తుల సందడి


కొండగట్టు ఆలయంలో డీజీపీ జితేందర్ దంపతులు

మల్యాల, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిదానంలో శనివారం భక్తులతో రద్దీనెలకొంది. వేలాదిగా వచ్చిన భక్తులు స్వామివారినిదర్శించుకొని మొక్కులుతీర్చుకున్నారు. ఆలయంలో అభిషేకపూజలు చేశారు. అనంతరం బేతాళుడు, శ్రీరాముల వారిని కూడా దర్శించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ అధికారులు పర్యవేక్షించారు.

**● డీజీపీ జితేందర్ ప్రత్యేక పూజలు**

డీజీపీజితేందర్ శనివారం కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. కుటుంబసమేతంగా ఆలయానికివచ్చిన డీజీపీకి ఆలయ అధికారులు అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో స్వామివారికి ప్రత్యేకపూజలు జరిపారు. అనంతరం ఈవో కృష్ణ ప్రసాద్ స్వామివారి చిత్రపటం బహూకరించారు. ఎస్పీ అశోక్‌కు మార్, డీఎస్పీ రఘుచందర్, ఆర్ఐ కిరన్‌కుమార్, సీఐ నీలం రవి, ఎస్సైలు సతీష్, రవికుమార్ పాల్గొన్నారు.

## వంతెన నిర్మాణానికి మోక్షమెప్పుడో?

- నిధులు మంజూరైనా మొదలు కాని పనులు
- వర్షాకాలం వచ్చిందంటే కోండ్రికర్ల గ్రామస్థుల తీవ్ర ఇక్కట్లు
- పట్టించుకోని అధికారులు


బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన శిలాఫలకం(ఫైల్)

మెట్‌పల్లి రూరల్, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): మెట్‌పల్లి మండలంలోని కోండ్రికర్ల గ్రామ శివారులోని వాగుపై వంతెన లేక వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామానికి అవతలివైపు ఉన్న కోనరావుపేట, కథలాపూర్, వేములవాడ వైపు వెళ్లాలంటే వాగు దాటాల్సిందే. వర్షాకాలంలో వాగు ప్రవహించినప్పుడు గ్రామానికి మిగితా ప్రాంతాలతో సంబంధాలు తెగిపోతున్నాయి. వాగులో నీటి ప్రవాహం లేని సమయంలో ప్రతి ఏటా గ్రామ పంచాయతీ


కోండ్రికర్ల వాగులో చిక్కుకున్న రైతులను దాటిస్తున్న గ్రామస్థులు(ఫైల్)

నిధులతో తాత్కాలికంగా మట్టి రోడ్డు ఏర్పాటు చేసుకున్నా అది కొట్టుకుపోతోంది. గ్రామానికి చెందిన వందల ఎకరాల వ్యవసాయ భూములు వాగుకు అవత లివైపు ఉన్నాయి. వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని గ్రామస్థులు, రైతులు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు తమ గోడును వెల్లబోసుకుంటున్నారు. తాజాగా మాన్వార్ నుంచి గోదావరిలోకి నీరు వదలగా వాగులో ఉధృతంగా నీరు ప్రవహించడంతో ఉదయం పొలం పనులకు వెళ్లిన రైతులు తిరిగి గ్రామానికి రావడానికి తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వాగుపై బ్రిడ్జి నిర్మించాలని ప్రజలు, రైతులు నీటి ప్రవాహం వద్ద నిలబడి నిరసన తెలిపారు.

**● 2023లో పనులకు శంకుస్థాపన**

ప్రతి అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బ్రిడ్జి నిర్మాణం ఓ హామీగానే మిగిలిపోతోంది. గత స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో ఎంపీటీసీగా బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిస్తే బ్రిడ్జి కట్టిస్తానని గ్రామస్థులకు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు బాండ్ పేపర్ రాసిచ్చారు. వాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేయడానికి సీఆర్ఆర్ నుంచి రూ. 4కోట్ల నిధులు మంజూరు చేయించారు. 2023 ఆగస్టులో అప్పటి మంత్రి కొప్పుల ఈశ్వర్ చేతుల మీదుగా ఆయన బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అంతలోనే ఎన్నికలు రావడం, ప్రభుత్వం మారడంతో కాంట్రాక్టర్ పనులు ప్రారంభించేందుకు ముందుకు రావడం లేదు.

**బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి**

**-ఆకుల శ్రీనివాస్, కోండ్రికర్ల మాజీ సర్పంచ్**



గ్రామ శివారులోని వాగుపై బ్రిడ్జి నిర్మించకపోవడంతో వర్షాకాలం గ్రామానికి రాకపోకలు పూర్తిగా నిలిచిపోయి రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలోని రైతుల భూములు ఎక్కువగా వాగు అవతలవైపు ఉన్నాయి. నీరు ప్రవాహిస్తే పొలం పనులకు వెళ్లడానికి నరకయాతన పడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దృష్టి సారించి వాగుపై బ్రిడ్జి నిర్మాణం త్వరగా చేపట్టాలి.

## వాహనం నుంచి జారిపడి చిన్నారి మృతి


స్పందన(ఫైల్)

గొల్లపల్లి, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): జగిత్యాలజిల్లా గొల్లపల్లి మండలం గుంజపడుగు గ్రామానికి చెందిన పురాణం స్పందన(7) అనేచిన్నారి శనివారం పాఠశాల నుంచి వస్తూ వాహనంపై నుంచి పడి మృతిచెందింది. ఎస్సై చిర్ర సతీష్ కుమార్ తెలిపిన వివరాల మేరకు.. గుంజపడుగు గ్రామానికి చెందిన పురాణం లత-రవీందర్ దంపతుల రెండో కుమార్తె స్పందన ని చిల్వాకోడూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఒకటో తరగతి చదువుతోంది. ప్రతిరోజు లాగే వాహనంలో ఐదుగురు చిన్నారులను స్కూల్ నుంచి ఎక్కించుకుని డ్రైవర్ ఇంటికి తిరుగు ప్రయాణమయ్యారు. గోవిందుపల్లె బస్టాండ్ సమీపంలోకి రాగానే వాహనంలోంచి రోడ్డుపై పడ్డ స్పందన తలకు బలంగా దెబ్బతగిలి అక్కడికక్కడే మృతి చెందింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఆర్థిక ఇబ్బందులతో రైతు ఆత్మహత్య


శ్రీనివాస్ (ఫైల్)

ఇల్లంతకుంట, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): ఓ వైపు వ్యవసాయంలో నష్టాలు.. మరోవైపు ఆర్థిక ఇబ్బందులు.. దీంతో చేసిన అప్పులు తీర్చలేక మనస్థాపం చెందిన ఓరైతు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. వివరా ల్లోకి వెళితే.. మండలంలోని నర్సక్కపేట గ్రామానికిచెందిన తిప్పరవేని శ్రీనివాస్ (45) అనేరైతు తనకున్న20 గుంటలతోపాటు గ్రామంలో మరో 5ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని పత్తి పంటను సాగుచేస్తున్నాడు. ప్రతి సంవత్సరం ప్రత్తి నష్టాలు మిగుల్చుతుండటంతో కుటుంబాన్ని పోషించుకోవడానికి సమయం దొరికినప్పుడు శ్రీనివాస్ ఇతర పనులు చేసేవాడు. అయినా రూ.10లక్షల వరకు అప్పులు అయ్యాయి. దీంతో అప్పులు ఎలాతీర్చాలని మనస్థాపం చెందాడు.. శనివారం ఉదయం బావివద్ద ఉరివేసుకొని ఆత్మ హత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య దేవలక్ష్మి, కుమారుడు సాగర్, కుమార్తె సంధ్య ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు.

## దేవుడి దయతోనే క్షేమంగా తిరిగి వచ్చాం

- కుంభమేళాలో తప్పిపోయి ఇంటికి వచ్చిన జగిత్యాల మహిళలు


వివరాలు వెల్లడిస్తున్న మహిళలు

జగిత్యాల, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): మహాకుంభ మేళాలో తప్పిపోయి దేవుడిదయతో తిరిగి క్షేమంగా ఇంటికి చేరామని జగిత్యాల విద్యానగర్‌కు చెందిన వీర్ల నర్సవ్వ, కొత్తవాడ కాలనీకిచెందిన ఆది రాజవ్వ, నిర్మల్ జిల్లా కడెంకు చెందిన ఏనుగుల బుచ్చవ్వ, బెల్లపు సత్తవ్వ అన్నారు. కుంభమేళా నుంచి జగిత్యాలలో తమ నివాసానికి శనివారం వారు చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడారు. జగిత్యాల నుంచి వాహనం అద్దెకు తీసుకుని తాము వారణాసికి వెళ్లామన్నారు. జనవరి 27న కాశీ సమీపంలోని ఆలయాలను దర్శించుకుని కుంభమేళాకు బయలు దేరామని తెలిపారు. కుబేర అనే ఘాట్‌కు చేరుకున్నాక ట్రాఫిక్ విపరీతంగా ఉండడంతో వాహనం దిగి రెండుఆటోల్లో ఐదుకిలోమీటర్లు దూరం వరకు ప్రయాణించామన్నారు. అక్కడినుంచి వేరేఆటోలో మరో ఐదుకిలోమీటర్లు ప్రయాణించామని తెలిపారు. ఆ స్థలం నుంచి వాహనాలు ముందుకు వెళ్లే పరిస్థితి లేకపోవడంతో అక్కడివారి సూచన మేరకు ద్విచక్రవాహనాలపై ప్రయాణించామన్నారు. ఘాట్ సమీపంలోకి వెళ్లిన తర్వాత తాము ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనాలు ఒక వైపునకు, మిగిలిన వాహనాలు మరో వైపునకు వెళ్లాయన్నారు. దీంతో తాము తప్పిపోయామని గ్రహించామన్నారు. తమ వద్ద డబ్బులు, ఫోన్లు లేకపోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నామన్నారు. తమతో వచ్చిన వారు ఎక్కడైనా కనిపిస్తారేమోనని ఒక రోజంతా వెతికామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరు ప్రాంతానికి చెందిన తెలుగు వారు కనబడి తమ పరిస్థితి తెలుసుకుని రైలు టికెట్ కొనిచ్చి, రెండు వేల రూపాయలు ఇచ్చారన్నారు. రైలులో వరంగల్ వరకు వచ్చి అక్కడి నుంచి బస్సులో క్షేమంగా ఇంటికి చేరుకున్నామన్నారు. తమకు సాయం అందించిన నెల్లూరువాసులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. కాశీ విశ్వనాథుడి దయతోనే తాము క్షేమంగా ఇంటికి వచ్చామని నలుగురు మహిళలు తెలిపారు.

## దేశ గతిని మార్చే అద్భుతమైన బడ్జెట్

- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్



కరీంనగర్, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశగతిని మార్చే అద్భుతమైన బడ్జెట్ అని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. ఆయన కేంద్రబడ్జెట్‌పై 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు. పేద, మధ్యతరగతి, యువత, రైతుసంక్షేమ బడ్జె ట్‌ను కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారన్నారు. 12లక్షల రూపాయల వరకు పన్ను మినహాయింపు విప్లవాత్మకమైనచర్య అన్నా రు. తెలంగాణ సహా దేశంలోని ఒక్కో ఉద్యోగికి 80 వేల రూపాయల వరకు ఆదా అవుతుందన్నారు. గత 75సంవత్సరాల్లో మునుపెన్నడూ లేని విధంగా మధ్య తరగతి ప్రజలకు అనుకూలమైన బడ్జెట్‌ను ప్రవేశపెట్టారన్నారు. తెలంగాణలో యాభైలక్షల రైతులకు ఐదు లక్షల వరకు రుణం పొందే అవకాశం ఉందన్నారు. కిసాన్‌క్రెడిట్ కార్డుల కోసం రైతులంతా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 2027 నాటికి అమెరికా, చైనా తరువాత మూడో ఆర్థిక వ్యవస్థగా భారతదేశం అవతరించే దిశగా బడ్జెట్ రూపకల్పన జరిగిందన్నారు. పత్తి, పప్పు దినుసులు పండించే రైతులకు లాభదాయకమైన బడ్జెట్‌ను ప్రవేశపెట్టారన్నారు. ఇది సంక్షేమ బడ్జెట్ అని పేద ప్రజల పెన్నిధిగా మోదీ మరోసారి నిరూపించుకున్నారన్నారు. టీవీ, మొబైల్స్, లెదర్, ఉత్పత్తుల ధరలు భారీగా తగ్గుతాయని తెలిపారు. ఎలక్ట్రిక్ వాహనాలపై ధరలు తగ్గడంతో కాలుష్యం తగ్గే అవకాశముందన్నారు. కేన్సర్, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులు వాడుతున్న ఔషధాలపై కస్టమ్స్ డ్యూటీని భారీగా తగ్గిండంతో ఆయా రోగులకు చికిత్స వ్యయం తగ్గుతుందని చెప్పారు. 7.7 కోట్ల మంది రైతులకు ఐదు లక్షల రూపాయల వరకు బ్యాంకుల ద్వారా క్రెడిట్ (రుణం) లభించే అవకాశముందన్నారు. ప్రైవేట్ వ్యాపరులు, దళారుల వద్ద చేయి చాచే దుస్థితి లేకుండా కిసాన్ క్రెడిట్ కార్డులను ప్రవేశపెట్టారన్నారు. బడ్జెట్‌లో వీధి వ్యాపారులు, చిన్న వ్యాపారులు ఔత్సాహిక యువ పారిశ్రామిక వేత్తలు వ్యాపారులకు రుణ పరిమితిని పెంచడం ఆహ్వానించదగ్గ పరిణామమని తెలిపారు. ఎంఎస్ఎంఈ రుణాలను ఐదుకోట్ల నుండి 10కోట్లకు పెంచడంతోపాటు స్టార్టప్‌లకు 20కోట్ల వరకు రుణాలివ్వడం ద్వారా యువతకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.

పట్టణాభివృద్ధికి నరేంద్రమోదీ ప్రభుత్వం చేస్తున్న కృషిలో తెలంగాణ ప్రభుత్వం భాగస్వామి కావాలన్నారు. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశగతిని మార్చబోతుందన్నారు. దేశంలోని 90శాతం పేద, మధ్య తరగతి ప్రజల ప్రయోజనాలను అభివృద్ధిని కాంక్షిస్తు రూపొందించిన బడ్జెట్ చరిత్రలో నిలిచిపోతుందన్నారు.

## కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండల కేంద్రం లో శనివారం చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యుల కథనం మేరకు.. గ్రామంలోని కోనేటి మల్లేశం(46) హమాలీ పనులు చేస్తుండేవాడు. ఉపాధినిమిత్తం రూ.2లక్షలు అప్పులుచేసి కొడుకు రాజ్‌కుమా ర్‌ను ఇటీవల గల్ఫ్ దేశానికి పంపించాడు. కుటుంబ పోషణ, బాకీల విషయంలో భార్యాభర్తల మధ్య గొడవలు చోటుచేసుకున్నాయి.

ఈ క్రమంలో మల్లేశం భార్య అంజవ్వ రెండు రోజుల కిందట పుట్టింటికి వెళ్లింది. దాంతో మనస్థాపం చెందిన మల్లేశం ఇంటిలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గదినుంచి దుర్వాసన రావడంతో చుట్టుపక్కల వారు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని పోలీసులు వివరించారు.

## జాతీయ స్థాయిలో నంబర్ వన్‌గా నిలవాలి

- ప్రతి సంవత్సరం రాష్ట్రస్థాయి పోలీస్‌క్రీడలు
- డీజీపీ డాక్టర్ జితేందర్
- రాష్ట్ర పోలీస్‌క్రీడల్లో ఓవరాల్ చాంపియన్‌గా హైదరాబాద్ కమిషనరేట్
- ఘనంగా ముగిసిన రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడలు

కరీంనగర్ స్పోర్ట్స్ ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): జాతీయస్థాయి పోలీస్‌క్రీడల్లో రాష్ట్రజట్టు నంబర్‌వన్‌గా నిలవాలని డీజీపీ డాక్టర్ జితేందర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పోలీస్‌పరేడ్ మైదానంలో కరీంనగర్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ఐదురోజులుగా నిర్వహిస్తున్న మూడవ రాష్ట్రస్థాయి పోలీస్‌క్రీడలు శనివారం ముగిశాయి. ఈముగింపు కార్యక్రమానికి డీజీపీ జితేందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. టగ్‌ఆఫ్‌వార్ ఫైనల్ మ్యాచ్‌ను ప్రారంభించారు. మ్యాచ్ అనంతరం క్రీడాకారుల నుంచి గౌరవవందనాన్ని స్వీకరించారు. అనంతరం వివిధపోటీల్లో విజేతల జట్లకు చాంపియన్‌షిప్ ట్రోఫీలను బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించే క్రీడాస్ఫూర్తిని కలిగిఉండాలన్నారు. క్రీడాకారులకు గెలుపు ముఖ్యంకాదనిపోటీల్లో పాల్గొనడమే ముఖ్యమన్నారు. పోలీస్ క్రీడాకారుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ప్రతిసంవత్సరం రాష్ట్రస్థాయి పోలీస్‌క్రీడలను నిర్వహిస్తామన్నారు. ఈసందర్భంగా పోటీలను ఎంతో వ్యయప్రయాసలకు ఓర్చి నిర్వహించిన సీపీ అభిషేక్ మొహంతిని అభినందించారు. మల్టీజోన్ ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులు జాతీయస్థాయిలో ప్రతిభ చాటాలన్నారు. ఐజీ స్పోర్ట్స్ రమేష్‌రెడ్డి మాట్లాడుతూ నిత్యజీవితంలో క్రీడలను ఒకభాగంగా చేసుకొని ఆరోగ్యవంతులుగా ఎదగాలన్నారు. కరీంనగర్ కమిషనరేట్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి పోలీస్‌క్రీడలను ఘనంగా నిర్వహించారని అందుకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. కరీంనగర్ సీపీ అభిషేక్ మహంతి మాట్లాడుతూ ఈ సంవత్సరం రాష్ట్రస్థాయి క్రీడలను నిర్వహించే అవకాశాన్నిచ్చిన డీజీపీకి ధన్యవాదాలు తెలిపారు. 20జోన్ల నుంచి 2300 మంది క్రీడాకారులు 27క్రీడాంశాల్లో పోటీపడ్డారని పేర్కొన్నారు. పోటీల విజయవంతానికి తనకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జగిత్యాలఎస్పీ అశోక్‌కుమార్, రాజన్నసిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్, కరీంనగర్ ఏసీపీ ఏ లక్ష్మీనారాయణ, కరీంనగర్ ఏఎస్పీ శుభం ప్రకాశ్, తెలంగాణ స్పోర్ట్స్ ఆఫీసర్ రామారావు, ట్రైనీ ఐపీ ఎస్ వసుంధర యాదవ్, కరీంనగర్ ఏసీపీ విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.


ఓవరాల్ చాంపియన్‌షిప్ సాధించిన హైదరాబాద్ కమిషనరేట్ జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న డీజీపీ జితేందర్


టగ్ ఆఫ్ వార్‌లో పాల్గొన్న పోలీసు క్రీడాకారులు

**● ఓవరాల్ చాంపియన్ హైదరాబాద్ కమిషనరేట్..**

మూడవ తెలంగాణ రాష్ట్రస్థాయి పోలీస్‌క్రీడల ఓవరాల్ చాంపియన్‌షిప్‌ను హైదరాబాద్ కమిషనరేట్ జట్టు కైవసం చేసుకుంది. వివిధ క్రీడాంశాల్లో తమ ప్రతిభను చాటిన హైదరాబాద్ కమిషనరేట్ క్రీడాకారులు వ్యక్తిగత పోటీల్లో సైతం ప్రతిభను చాటి రాష్ట్ర చాంపియన్లుగా నిలిచారు. అలాగే ద్వితీయస్థానంలో టీజీఎస్‌బి-1రేంజ్ క్రీడాకారులు నిలిచారు. అథ్లెటిక్స్‌లో ఓవరాల్ చాంపియన్స్‌గా రాచకొండ కమిషనరేట్ నిలిచింది. పురుషుల చాంపియన్‌షిప్‌ను టీజీఎస్‌బి-1రేంజ్ సాధించగా, మహిళల విభాగంలో రాచకొండ కమిషనరేట్ చాంపియన్‌షిప్‌లను సాధించాయి. వ్యక్తిగత విభాగంలో చాంపియన్‌షిప్‌ను పురుషుల విభాగంలో భద్రాద్రి జోన్ క్రీడాకారుడు వంశీకృష్ణ సాధించగా, మహిళల విభాగంలో హైదరాబాద్ కమిషనరేట్‌కు చెందిన కే రోజా సాధించింది. బాక్సింగ్‌లో చాంపియన్‌షిప్‌ను హైదరాబాద్ కమిషనరేట్ సాధించగా, ద్వితీయ స్థానంలో టీజీఎస్‌బి-1రేంజ్ నిలిచింది. హైదరాబాద్‌కు చెందిన వినోద్‌పోటీల మొత్తంలో ఉత్తమ బాక్సర్‌గా ఎంపికయ్యాడు. వీరందరికీ డీజీపీ డాక్టర్ జితేందర్ ట్రోఫీలను ప్రదానం చేశారు.


మాట్లాడుతున్న డీజీపీ జితేందర్

# 55.85% బీసీలు!

(మొదటిపేజీ తరువాయి)

సంబంధించిన వివరాలతో నివేదికను రూపొందించారు. సమగ్ర కుల సర్వే వివరాల నివేదికను ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు మంత్రివర్గ ఉపసంఘానికి అధికారులు అందజేయనున్నారు. ఆ నివేదికపై ఉపసంఘం అధ్యయనం చేయనుంది. 5న రాష్ట్ర మంత్రివర్గం సమావేశం కానుంది. ఆ సమావేశంలో బీసీ రిజర్వేషన్లపై చర్చించి, నిర్ణయం తీసుకోనున్నారు. అదే రోజు మధ్యాహ్నం ప్రత్యేక అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేసి, బీసీల రిజర్వేషన్లపై ఒక తీర్మానం చేసి.. దాన్ని కేంద్రానికి పంపనున్నట్లు తెలిసింది. రాష్ట్రంలో తాము అధికారంలోకి వచ్చిన వెంటనే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్‌ను 42 శాతానికి పెంచుతామని అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఆ మేరకు బీసీల రిజర్వేషన్లను పెంచేందుకు సర్కారు కసరత్తు చేస్తోంది. అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదని గతంలో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఆ మేరకు రాష్ట్రంలో 50 శాతం రిజర్వేషన్లు మించకుండా, న్యాయపరమైన సమస్యలు లేకుండా ఉండేలా ప్రభుత్వం తీవ్రంగా కసరత్తు చేస్తోంది. కాగా, మార్చి 20 నాటికి రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలను పూర్తిచేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఆ దిశగా పంచాయతీరాజ్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో చర్యలు చేపడుతున్నారు. మరోవైపు రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా ఎన్నికల నిర్వహణకు అవసరమైన కార్యాచరణ చేపడుతోంది. కుల సర్వే నివేదిక ప్రభుత్వానికి చేరనుండడంతో ఎన్నికల అంశం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

## బీసీ కమిషన్.. కుల సర్వే ఆధారంగా రిజర్వేషన్..



సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏరేందర్‌రెడ్డి, చిత్రంలో డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు పొంగులేటి, సీతక్క, రాజనర్సింహ, శ్రీధర్‌బాబు, పొన్నం, సురేఖ, ఉత్తమ్, జూపల్లి, కోమటిరెడ్డి, ఎమ్ బలయ్య

తెలంగాణ ఏర్పాటైన తర్వాత అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే పేరుతో సర్వే చేపట్టింది. దాని ప్రకారం 2014లో బీసీలు 51శాతం, ఓసీలు 21, ఎస్సీలు 18, ఎస్టీలు 10 శాతం ఉన్నట్టు తేలింది. కానీ, ఈ సర్వేను అధికారికంగా విడుదల చేయలేదు. మళ్లీ 10 ఏళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఇటీవల సమగ్ర ఇంటింటి సర్వే నిర్వహించింది. ఈ సర్వేలో కులం, మతం సహా అన్ని వివరాలను సేకరించారు. బీసీలకు స్థానిక సంస్థల్లో ఎంతమేర రిజర్వేషన్లను కల్పించాలనే అంశంపై ప్రభుత్వం ఈ సర్వేను వినియోగించుకోనుంది. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో బీసీల రిజర్వేషన్ల ఖరారు కోసం సర్కారు బీసీ కమిషన్‌తో పాటు, ప్రత్యేక కమిషన్‌ను కూడా ఏర్పాటు చేసింది. ప్రత్యేక కమిషన్ కూడా బీసీల రిజర్వేషన్లపై లోతుగా అధ్యయనం చేసింది. త్వరలోనే ప్రభుత్వానికి నివేదిక అందించనున్నట్లు తెలిసింది. సర్వే వివరాలు, ప్రత్యేక కమిషన్ సూచనలను పరిగణనలోకి తీసుకొని.. స్థానిక ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లపై సర్కారు నిర్ణయం తీసుకోనుంది.

## మంత్రులతో సీఎం భేటీ..

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శనివారం అందుబాటులో ఉన్న మంత్రులు, ఉన్నతాధికారులతో కమాండ్ కంట్రోల్ సెంటర్లో భేటీ అయ్యారు. బీసీలకు రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణపై చర్చించారు. సమావేశం అనంతరం మంత్రులు పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ మీడియాతో మాట్లాడారు. పొన్నం మాట్లాడుతూ.. సమగ్ర కుటుంబ సర్వే, బీసీ కులగణనపై శాసనసభలో తీర్మానం చేసి, ప్రక్రియను పూర్తి చేశామని చెప్పారు. కులగణన కార్యరూపం దాల్చే అంశంపై సీఎం చర్చించారని తెలిపారు. దీంతోపాటు ఎస్సీ వర్గీకరణపై సబ్‌కమిటీ తీసుకున్న నిర్ణయాలపైనా చర్చించామన్నారు. ఈ నెల 5న సబ్ కమిటీ ఇచ్చిన నివేదికను క్యాబినెట్ ముందు పెడుతున్నారని, అదే రోజు శాసనసభలో చర్చించి ప్రజాస్వామ్య యుతంగా ముందుకు తీసుకెళతామని చెప్పారు.

## వర్గీకరణపై త్వరలో నివేదిక: రాజనర్సింహ

సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన రెండు గంటల్లోనే ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో ప్రకటన చేశామని, వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని మంత్రి దామోదర రాజనర్సింహ చెప్పారు. దీనిపై ఇప్పటికే సానుకూలంగా ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి మంత్రివర్గ ఉపసంఘం వేశారన్నారు. ఉపసంఘం సూచన మేరకు ఏకసభ్య కమిషన్‌ను నియమించామని.. ఈ కమిషన్ త్వరలో నివేదిక ఇవ్వబోతోందని తెలిపారు. దానిపై మంత్రివర్గంలో చర్చించి, అసెంబ్లీలో ప్రవేశపెడతామని చెప్పారు.

## తాగునీటి సరఫరాపై స్పెషల్ డ్రైవ్

ఎలిగేడు, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): వేసవి సీజన్‌లో ప్రజలకు సరఫరా చేస్తున్న తాగునీటి విషయంలో పంచాయతీ కార్యదర్శులు, మిషన్‌భగీరథ సిబ్బంది నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని ఎంపీడీవో భాస్కర్‌రావు అన్నారు. శనివారం సుల్తాన్‌పూర్‌లోని మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంకును ఎంపీవో ఆరీఫ్‌తో పరిశీలించారు. గేట్‌వాల్ సమస్యలు, పైపులైన్ లీకేజీలు ఉండకుండా చూడాలని, రానున్న వేసవి దృష్ట్యా మంచినీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యదర్శి శివకుమార్, కారోబార్ భాస్కర్, గ్రామపంచాయతీ, మిషన్ భగీరథ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజేందర్‌కు డాక్టరేట్



కాల్వశ్రీరాంపూర్, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి: కునారం గ్రామానికి చెందిన నగునూరి రాజేందర్ ఉస్మా నియా యూనివర్సిటీలో కంప్యూటర్ విభాగంలో డాక్టరేట్ పొందాడు. నగునూరి రాజేందర్ కునారం ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి వరకు చదివి వరంగల్‌లో ఎంటెక్, అనంతరం ఉస్మానియాయూనివర్సిటీలో ఇటీవల పీహెచ్‌డీ చేయగా యూనివర్సి టీ నుంచి డాక్టరేట్ అందుకున్నాడు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

కమాన్‌పూర్, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): జూలపల్లి గ్రామానికి చెందిన మద్దూరి గట్టయ్య ఇటీవల మృతిచెందాడు. గట్టయ్య కుమారుడు మద్దూరి ఓదెలుతోపాటు వారి కుటుంబ సభ్యులను శనివారం పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పరామర్శించారు. గట్టయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అఖిల భారత యాదవ సంఘం మండల అధ్యక్షుడు తిరుపతియాదవ్, నాయకులు మల్లయ్య యాదవ్, తిరుపతియాదవ్ పాల్గొన్నారు.

## చేనేత ఐక్యవేదిక కార్యనిర్వాహక కార్యదర్శిగా శారద



కాల్వశ్రీరాంపూర్, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కార్య నిర్వాహక కార్య దర్శిగా సిరిపురం శారదను నియమించినట్లు చేనేత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాపోల్ వీర మోహన్ తెలిపారు. నియమాకానికి సహకరించిన రాపోలు వీరమోహన్, తార, ఆడపు శంకర్‌కు శారద కృతజ్ఞతలు తెలిపారు. చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

## యువకుడి అదృశ్యం

రామగిరి, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ పరిధిలోని సెంటినరీకాలనీకి చెందిన అజారుద్దీన్ గతనెల 31న ఇంట్లో నుంచి వెళ్లి తిరిగి రాలేదు. మధ్యాహ్నం ఇంట్లో నుంచి వెళ్లినట్లు భార్య అతియాబేగం తెలిపారు. ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చంద్రకుమార్ తెలిపారు.

## సామగ్రి పంపిణీ

రామగిరి, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): ఆర్జీ-3 డివిజన్ కమిటీ సభ్యుడు ఎల్లంకి రామారావు జన్మదినం పురస్కరించుకొని శనివారం కల్వచర్లలో నిరుపేద మహిళకు సరుకులు పంపిణీ చేశారు. వెంకటరమణరెడ్డి, మేకల మారుతీ, రాజు, తాటి సదన్‌గౌడ్ పాల్గొన్నారు.

# వేతన జీవులకు ఊరట..

(7వ పేజీ తరువాయి)

కుల నుంచి 3 లక్షల నుంచి 5 లక్షల రూపాయల వరకు రుణం పొందే సౌకర్యాన్ని కల్పించారు. దీంతో రుణాలు తీసుకునే రైతులకు ప్రయోజనం కలగనున్నది. వివిధ రకాల పంట ఉత్పత్తులను పెంచి రైతులకు అధిక ఆదాయం తెచ్చేలా చేసేందుకు నూతనంగా 'ధన ధాన్య కృషి యోజన పథకం'ను ప్రవేశపెట్టారు. పప్పు దినసుల కోసం ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేస్తామని ప్రకటించడంతోపాటు జాతీయ పత్తి కమిషన్‌ను ఏర్పాటు చేస్తామని ప్రకటించడంతో తెలంగాణలో పత్తి, పప్పు దినుసులు పండిస్తున్న రైతులకు ప్రయోజనాలు కలిగే అవకాశం రావడంతోపాటు గిట్టుబాటు ధర పెరిగే అవకాశమున్నది.

● **చిరు వ్యాపారులకు రుణ పరిమితి పెంపు..**

ఉపాధి అవకాశాలను పెంచి యువతను వ్యాపార, పారిశ్రామికవేత్తలను చేసేందుకు బడ్జెట్‌లో వీధి వ్యాపారులు, చిన్న వ్యాపారులు, ఔత్సాహిక యువ పారిశ్రామిక వేత్తలు, వ్యాపారులకు రుణ పరిమితిని పెంచారు. ఎంఎస్ఎంఈ రుణాలను రూ. 5 కోట్ల నుంచి రూ. 10 కోట్లకు పెంచడంతోపాటు స్టార్టప్‌లకు రూ. 20 కోట్ల వరకు రుణాలిస్తామని బడ్జెట్లో పేర్కొనడం ద్వారా యువతకు ప్రయోజనం కలగనున్నది. గ్రామాల్లో వలసలను నివారించేందుకు ప్రత్యేక ప్రణాళికలను బడ్జెట్‌లో ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్ పట్టణాలను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు బడ్జెట్ లో కేటాయింపులు చేశారు. షెడ్యూల్ కులాలు, షెడ్యూ ల్ తెగలకు టర్మ్ లోన్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. తొలిసారిగా వ్యాపారం ప్రారంభించుకునే వారికి వ్యాపారాలు విస్తరించుకునే మహిళలకు రూ.2 కోట్ల వరకు రుణాలు అందించనుంది. దేశంలోని అన్నీ జిల్లా ఆసుపత్రుల్లో క్యాన్సర్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు బడ్జెట్‌లో ప్రకటించారు. వచ్చే మూడేళ్లలో కేంద్రాల ఏర్పాటు పూర్తి చేస్తామని ఈ సంవత్సరం 200 సెంటర్లు ఏర్పాటు కానున్నాయి. ఇందులో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జిల్లా ప్రధాన ఆసుపత్రిలో క్యాన్సర్ కేంద్రం అందుబాటులోకి రానుంది.

### తెలంగాణ రాష్ట్రంపై వివక్ష..



**- సీహెచ్ విజయరమణారావు, పెద్దపల్లి ఎమ్మెల్యే**

ఎన్‌డీఏ ప్రభుత్వం రాష్ట్రంపై వివక్ష చూపుతోంది. ప్రభుత్వానికి మద్దతు పలుకుతున్న బీహార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు పెద్దపీట వేస్తోంది. రాష్ట్రం నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు, ఆరుగురు ఎంపీలు ఉన్నా ప్రయోజనం లేదు. ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రానికి గతంలో ఇచ్చిన హామీల మేరకు నిధులు కేటాయించాలని ప్రధాని, కేంద్ర మంత్రులకు విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదు. బీజేపీకి రాజకీయ ప్రయోజనాలు తప్ప ప్రజల అవసరాలు అక్కర లేదనేందుకు ఈ బడ్జెట్ ఒక నిదర్శనం.

### బడ్జెట్‌లో రాష్ట్రానికి సున్నా...



**- కోరుకంటి చందర్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు**

కేంద్ర బడ్జెట్‌లో ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గుడ్డు ఇచ్చాడు. తెలంగాణపై బీజేపీకి ఉన్న వివక్ష ఇంకా పోలేదు అనేందుకు ఇదే నిదర్శనం. రాష్ట్రం నుంచి 8 మంది ఎంపీలను ప్రజలు గెలిపిస్తే ఇచ్చిందేమి లేదు. సీఎం రేవంత్‌కు, బీజేపీ ఎంపీలకు పాలన చేత కావడం లేదు. కేంద్రంతో ప్రభుత్వానికి సయోధ్య లేదని దీంతో రుజువైంది. నిధుల కోసం కేంద్రంతో కొట్లాడాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఏమి పట్టించుకోవడం లేదు. కేసీఆర్ కొట్లాడి రాష్ట్రానికి నిధులు తెచ్చాడు. ఈ చేతకాని ప్రభుత్వం వల్ల తెలంగాణ పదేళ్ల వెనక్కి పోయింది.

### విద్య, వైద్యం, ఉపాధికి నిధులేవి?



**- సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం**

బడ్జెట్‌లో రైతులు, పేదలు, మహిళలు, యువతను మోసం చేసింది. మోదీ గ్యారెంటీల్లో ఈ పది సంవత్సరాలు చూస్తే ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల చొప్పున 20 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాలి. కానీ కనీసం యువతను మరిచిపోయి ఉద్యోగ అవకాశాలపై నోరెత్తడం లేదు. ఈ బడ్జెట్లో ప్రవేశపెట్టిన తీరు చూస్తే యువతపై సవతి తల్లి ప్రేమను కనబరుస్తున్నట్లు ఉంది. రాజకీయ లబ్ధి కోసమే గ్యారెంటీలు ప్రవేశ పెట్టి గద్దెనెక్కారు.

### ఇది బీహార్ ఓటు బ్యాంకు బడ్జెట్..



**- ఈద శంకర్ రెడ్డి, టీఎస్ఐడీ మాజీ చైర్మన్**

కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ బీహార్ ఎన్నికల ఓటు బ్యాంకు బడ్జెట్‌లా ఉంది. బీహార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు పెద్ద పీట వేసిన ప్రభుత్వం తెలంగాణను విస్మరించింది. దశాబ్ద కాలంగా తెలంగాణపై వివక్ష చూపుతోనే ఉన్నది. రాష్ట్ర విభజన హామీలను నెరవేర్చే దిశగా బడ్జెట్ లేకపోవడం విచారకరం. గ్రీన్ ఎనర్జీ, జల్ జీవన్‌కు ప్రోత్సాహకాలు లేవు. 8 మంది ఎంపీలు ఉన్నా ప్రయోజనం లేదు. కేంద్ర మంత్రులు, ఎంపీలు కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన బడ్జెట్‌ను తీసుక రాలేక పోయారు.

### కేంద్ర బడ్జెట్ అద్భుతం



**- ఎస్ కుమార్, బీజేపీ ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి**

కేంద్ర బడ్జెట్ అద్భుతంగా ఉంది. పేద, మధ్యతరగతి, రైతులు, చిరు వ్యాపారుల, యువ పారిశ్రామికవేత్తలకు అనుకూలమైన బడ్జెట్ ఇది. మధ్యతరగతి ఉద్యోగుల, వ్యాపారులకు బడ్జెట్ ఓ వరం. ఉద్యోగులకు రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు ఇవ్వడం విప్లవాత్మక చర్య. మధ్య తరగతి ప్రజల కోసం ఇంత అనుకూలమైన బడ్జెట్ ఎన్నడూ రాలేదు. ఇది సంస్కరణల బడ్జెట్. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలో ఇంత గొప్ప బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ప్రత్యేక ధన్యవాదాలు.

### కార్మిక వ్యతిరేక, కార్పొరేట్ల అనుకూల బడ్జెట్



**- ముత్యంరావు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్లకు అనుకూలంగా, కార్మిక వర్గానికి వ్యతిరేకంగా ఉన్నది. ఆర్భాటంగా ప్రవేశపెట్టిన బడ్జెట్లో రైతులు పండించిన పంటకు కనీసం మద్దతు ధర విషయం, కనీస వేతనం రూ.26 వేలు నిర్ణయించే ప్రస్తావన, వ్యవసాయ కూలీలకు కనీస వేతన నిర్ణయం, పని రోజుల పెంచడం, పట్టణ ప్రాంతాలకు విస్తరించడం తదితర అంశాలను విస్మరించారు. ఇన్సూరెన్స్ రంగంలో వంద శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానించడం దేశ ఆర్థిక వ్యవస్థకు నష్టం. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు అమ్మడానికి రూ.25 వేల కోట్లు కేటాయిస్తూ ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడం దుర్మార్గం.

## బడ్జెట్‌కు వ్యతిరేకంగా సీఐటీయూ నిరసన




ఎన్టీపీసీలో నిరసన వ్యక్తం చేస్తున్న సీఐటీయూ నాయకులు

జ్యోతినగర్, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా ఎన్టీపీసీలో సీఐటీయు ఆధ్వర్యంలో శనివారం నిరసన వ్యక్తం చేశారు. మేడిపల్లి సెంటర్లో సీఐటీయు నాయకులు, కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు, ప్ల కార్డులతో నిరసన వ్యక్తంచేశారు. తెలంగాణ పదమే లేని బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారని, బీమా రంగాన్ని ప్రైవేటీకరించేందుకు బడ్జెట్ ఉందని, అసంఘటిత రంగ కార్మికుల కనీస వేతనాల ఊసే లేదని సీఐటీయూ నాయకులు విమర్శించారు. బీమా రంగంలో 100 శాతం విదేశీ పెట్టుబడులకు అనుమతి ఇవ్వడం శోచయమన్నారు. ప్రజా, కార్మిక వ్యతిరేక బడ్జెట్ అన్ని బిక్ష పతి, లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. మల్లేశ్, రాఘవరెడ్డి, చంద్రమౌళి, శంకర్ పాల్గొన్నారు.

### మధ్యతరగతి ఉద్యోగుల్లో ఆనందం



**- బొంకూరి శంకర్, టీఎన్జీఓల సంఘం జిల్లా అధ్యక్షులు**

మధ్యతరగతి ఉద్యోగులకు ఆదాయ పన్ను నుంచి విముక్తి కలిగింది. నెలకు లక్ష రూపాయల లోపు సంపాదించే ఏ ఉద్యోగికి కూడా ఆదాయపు పన్ను లేకపోవడం శుభ పరిణామం. అలాగే 3 లక్షలు ఉన్న సీలింగ్‌ను 4 లక్షలకు చేయడాన్ని స్వాగతిస్తున్నాం.

### ఉద్యోగులకు 60 వేల వరకు పన్నురాయితీ కల్పించాలి



**- ఎండీ ఫయాజ్, తెలంగాణ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి**

ఉద్యోగులకు 60 వేల వరకు పన్ను రాయితీ కల్పించాలి. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో వేతన జీవులకు నెలకు లక్ష వరకు ఆదాయం ఉన్న వారికి ఎలాంటి పన్ను విధించమని చేసిన ప్రకటనను స్వాగతిస్తున్నాం. ఈ అంశం ఆదాయ పన్ను చెల్లింపుదారులకు ఊరట ఇవ్వనున్నది.

### నిరాశ పర్చిన కేంద్ర బడ్జెట్: టీపీసీసీ ఎన్నికల కో-ఆర్డినేటర్ కమిటీ మెంబర్ కాచే



మంథని: కేంద్ర బడ్జెట్ దేశ ప్రజలను నిరాశప ర్చింది. రాష్ట్రం నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు గెలిచినా, రాష్ట్ర ప్రభుత్వం పలు ప్రాజెక్టులకు విజ్ఞప్తి చేసిన కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. బడ్జెట్‌లో తెలంగాణ ప్రస్తావన లేదన్నారు. వ్యవసాయ ఉత్ప త్తులకు మద్దతు ధర చట్టబద్ధతపై ప్రస్తావన లేదు. కార్పొరేట్లకు అనుకూలంగా, పేదలకు వ్యతిరేకంగా ఉంది.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠినచర్యలు



మాట్లాడుతున్న సీఐ ప్రవీణ్‌కుమార్

పెద్దపల్లిటౌన్, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం ఫారెస్ట్ స్ట్రీట్‌లో కమ్యూనిటీ కాంటాక్ట్ నిర్వహించిన అనంతరం మాట్లాడారు. నేరాలు నియంత్రిం చడమే పోలీసుల లక్ష్యమని, అందులో భాగంగానే కాంటాక్ట్ ప్రోగ్రాం చేపడుతున్నట్లు తెలిపారు. సీఐతో పోలీసు సిబ్బంది తనిఖీలు చేపట్టారు. సరైన ధ్రువ పత్రాలు లేని 50 బైక్‌లు, 6 ఆటో లు, 4 కార్లను సీజ్ చేసినట్లు తెలిపారు. ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత అనిని, కాలనీలో కొత్త వ్యక్తులు, నేరస్తులు షెల్టర్ తీసుకుంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. యువత చెడు అలవాట్లకు బానిసగా మారి ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లలను పర్యవేక్షించాలన్నారు. కాలనీలో సమస్యలున్నా, అక్రమ దందాలు నిర్వహించినా 100 నంబర్‌కి కాల్ చేయాలన్నారు. సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. స్వీయ రక్షణకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎస్సైలు లక్ష్మన్‌రావు, మల్లేష్, లక్ష్మన్ పాల్గొన్నారు.

## పుస్తకావిష్కరణను విజయవంతం చేయండి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాదాసు రామమూర్తి

కళ్యాణ్‌నగర్, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): గోదావరిఖనిలో ఈ నెల 4న నిర్వహించనున్న అస్పృశ్య యోధుడు పుస్తకావిష్కరణను విజయవంతం చేయాలని అభ్యుదయ రచయితల సంఘం జాతీయ కార్యదర్శి వేల్పుల నారాయణ, జర్నలిస్టు మాదాసు రామమూర్తి పిలుపునిచ్చారు.

శనివారం ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేక రుల సమావేశంలో వారు మాట్లాడుతూ రచ యిత కాల్వ మల్లయ్య, కార్మిక సంఘం నాయ కుడు బొజ్జ బిక్షమయ్యపై అస్పృశ్య జీవితం ఆధారంగా రాసిన లాల్ నీల్ ఐక్యత నేపథ్యంలో బొజ్జ బిక్షమయ్య చేసిన ఇంటర్వ్యూలు, బుద్ధుడి నుంచి గద్దర్ వరకు పుస్తకాలను ఆవిష్కరిస్తామన్నారు. ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ, జనక్ ప్రసాద్ హాజరవుతారని తెలిపారు. యాకయ్య, వెంకటేశ్వర్లు, రాజు, సాగర్, పాల్గొన్నారు.

### క్రీడలతో మానసిక ఉల్లాసం

అంతర్గాం, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని రామగుండం మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం తిరుపతి అన్నారు. శనివారం క్రీడా మైదానంలో మసూద్ స్మారకార్థం ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మద్యం, గంజాయికి బానిసలు కాకుండా క్రీడలను అలవర్చుకోవాలని, క్రీడలు శరీర దారుఢ్యాన్ని, జ్ఞానాన్ని పెంపొందిస్తాయన్నారు. పోటీల్లో 34జట్లు పాల్గొంటున్నాయి. ఈ కార్యక్రమంలో వసీంతో పాటు క్రీడాకారులు పాల్గొన్నారు.

### ఆర్ఎఫ్‌సీఎల్‌లో పూర్తి స్థాయి ఉత్పత్తి

కోల్‌సిటీ, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్(ఆర్ఎఫ్‌సీఎల్) జనవరిలో పూర్తి ఉత్పత్తి జరిగినట్టు ఆర్ఎఫ్‌సీఎల్ సీజీఎం ఉదయ రాజ హన్స ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జనవరిలో పూర్తి స్థాయి సామర్థ్యాన్ని కనబరిచి 1,10,604టన్నుల యూరియా ఉత్పత్తి సాధించామన్నారు. ఇందులో తెలంగాణకు 54,555 టన్నులు, ఏపీకి 30377టన్నులు, కర్ణాటకకు 8734, మహారాష్ట్రకు 2623, ఛత్తీస్‌ఘడ్‌కు 5643, తమిళనాడుకు 8669టన్నులు యూరియా సరఫరా చేసినట్టు ఆయన పేర్కొన్నారు. కార్మికులు, ఉద్యోగులు, అధికారులకు సీజీఎం అభినందనలు తెలిపారు.

### ఫ్లెక్సీ వివాదంలో వ్యక్తిపై దాడి

కోల్‌సిటీ, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): జీఎం కాలనీలో నివాసముండే కనవేని సదానందం అనే వ్యక్తిపై శని వారం జీఎం ఆఫీస్ సమీపంలోని హనుమాన్‌టెంపుల్ వద్ద నలుగురు వ్యక్తులు మరణాయుధాలతో దాడి చేశారు. జనగామ గ్రామంలో ఇటీవల నిర్వహించిన ఉత్సవాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు విషయంలో వివాదం నెల కొన్నది. పెట్టిన ఫ్లెక్సీలను చించివేశారని సదానందం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు చేశారనే కక్షతో కలవేని అజయ్, వీణవంక సాయికృష్ణ, బాలు, బీరకాయ వెంకటిలు రాడ్లు, కత్తులతో దాడి చేశారని బాధితుడు పేర్కొన్నాడు.

### 4న ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ప్రారంభం

మంథని, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): మంథనిలో ఈనెల 4న గౌతమి షార్ట్ ఫిలిం ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ప్రారంభించనున్నట్లు మంథని విద్యార్థి యువత వ్యవస్థాపక అధ్యక్షుడు కొండేల మారుతి తెలిపారు. ఈనెల 11 ఘంటసాల వర్ధంతి సంద ర్భంగా కళా కారులను సత్కరించనున్నట్లు తెలిపారు. సాదుల శ్రీనివాస్, కృష్ణ, తాటి శ్రీనివాస్‌గౌడ్, కోటపాటి సమ్మయ్యలు పాల్గొన్నారు.

### మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట

ధర్మారం, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మైనార్టీల సంక్షేమానికి కేసీఆర్ పెద్దపీట వేశారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. దొంగతుర్తిలో సీఎస్ఐ వెస్లీ చర్చ్ ప్రారంభించారు. బీఆర్ఎస్ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా క్రిస్టియన్లకు దుస్తుల పంపిణీ చేశారని గుర్తుచేశారు. పూస్కూరి జితేందర్‌రావు, ముత్యాల బలరాంరెడ్డి, బుచ్చిరెడ్డి, బండి సురేష్ పాల్గొన్నారు.




### జనవరి నెల ఆర్జీ-2 ఉత్పత్తి 85 శాతం



మాట్లాడుతున్న ఆర్జీ-2 జీఎం వెంకటయ్య

యైటింక్లయిన్ కాలనీ, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): జనవరి నెలలో ఆర్జీ-2 ఏరియా ఉత్పత్తి 85 శాతం సాధించినట్టు ఏరియా జీఎం బండి వెంక టయ్య తెలిపారు. శనివారం జీఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఉత్పత్తి వివరాలను తెలిపారు. 10,82,700 టన్నుల టార్గె ట్‌కు 9,22,705 టన్నులు (85శాతం) సాధించినట్టు జీఎం తెలిపారు. ఓసీపీ-3 టార్గెట్ 10.55 టన్నులకు 9,11,168 టన్నుల బొగ్గు ఉత్ప త్తి(86%) జరిగినట్టు జీఎం పేర్కొన్నారు. వకీల్‌పల్లె 27,700 టన్నుల లక్షానికి 11,537 టన్నుల బొగ్గు ఉత్పత్తి (42%) జరిగినట్టు జీఎం వెంకటయ్య తెలిపారు. 44,10,000 క్యూబిక్ మీటర్ల ఓబీ లక్షానికిగాను 61,68,766 క్యూబిక్ మీటర్లు(140%) వెలికితీసినట్టు జీఎం తెలిపారు. ఏరియా నుంచి 6,28,999 టన్నుల బొగ్గు రవాణా జరిగినట్టు పేర్కొ న్నారు. వార్షిక సంవత్సరం ముగియడానికి రెండు నెలలు మాత్రమే ఉన్నందున ఉద్యోగులు రోజువారి లక్ష్యాలను అధిగమించేందుకు సమిష్టిగా పనిచేయాలన్నారు.

### ఆర్జీ-3, ఏపీఏ డివిజన్‌లో...

రామగిరి, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి):సింగరేణి సంస్థ ఆర్జీ-3, ఏపీఏ డివిజన్‌లో మాసంతపు ఉత్పత్తి వివరాలను శనివారం జీఎంలు సుధాకర్‌రావు, వెంకటేశ్వర్లు వేర్వేరు ప్రకటనలో వెల్లడించారు. ఆర్జీ-3 డివిజన్‌కు నిర్ధేశించిన 5.88లక్షల టన్నుల లక్ష్యానికిగాను 5.84 లక్షలు సాధించి 99 శాతంలో నిలిచిందన్నారు. అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలో నిర్ధేశించిన 0.18 లక్షల టన్నుల లక్ష్యానికి 0.11లక్షల టన్నులు సాధించి 61 శాతంలో నిలిచిందన్నారు. సమిష్టి కృషితో భవిష్యత్ లక్ష్యాలను చేరుకోవాలని కోరారు.

### ఎన్విరాన్మెంట్ అడ్వయిజర్‌ను కలిసిన జీఎం

రామగిరి, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): సింగరేణి సంస్థ అటవీ, పర్యావరణ సలహాదారు ఎం.సి. ఫర్గెయిన్‌ను శనివారం ఆర్జీ-3 జీఎం సుధాకర్‌రావు మర్యాదపూర్వకంగా కలిశారు. వారిని సన్మానించి ఆర్జీ-3 డివిజన్‌లో పర్యావరణ అంశాల పై చర్చించారు. జీఎం వెంటగా ఎస్టేట్స్ అధికారి ఐలయ్య పాల్గొన్నారు.

## ఘనంగా మార్కండేయ జయంతి



పెద్దబొంకూరు, సుల్తానాబాద్‌లో మార్కండేయ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పిస్తున్న నాయకులు

పెద్దపల్లి రూరల్, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): పెద్దబొంకూరులో భక్త మార్కండేయ జయంతి నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు వేముల రాంమూర్తి, మండల అధ్యక్షుడు భాస్కర్, గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్‌లు మార్కండేయ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బూర్ల ధనుంజయ్, కనుకయ్య, రాంచంద్రం, కనుకయ్య, కొమురయ్య, రమేష్, పాల్గొన్నారు.

కమాన్‌పూర్, (ఆంధ్రజ్యోతి): రొంపికుంట పద్మశాలి సేవా భవనంలో మార్కండే య మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి స్వీట్లు పంపిణీ చేశారు. మల్లయ్య మహర్షి, కుం దారపు బాపు, శంకర్, మల్లయ్య, అనిల్, కనుకయ్య పాల్గొన్నారు.

జూలపల్లి, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో మార్కండేయ జయంతి పద్మశాలి సంఘం భవనంలో నిర్వహించారు. భక్తమార్కండేయ చిత్రపటానికి పూల మాలలు వేసి పూజలు చేశారు. నాయకులు లక్ష్మీపతి, మెరుగు రమేష్, అంజనేయులు, పాల్గొన్నారు.

యైటింక్లయిన్‌కాలనీ, (ఆంధ్రజ్యోతి): హనుమాన్ నగర్‌లోని పద్మశాలీ భవనం ఆవరణలో మార్కండేయు డికి పూజలు చేశారు. చక్రపాణి, రాజేష్, సాంబారి రాజేష్, శ్రీనివాస్, ప్రభాకర్ పాల్గొన్నారు.

సుల్తానాబాద్, (ఆంధ్రజ్యోతి): పూసాల రోడ్డులో భక్త మార్కెండయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఐల రమేష్, మహేందర్, యాదగిరి, పెద్ద వెంకటయ్య, గుండ మురళి, వెంకటేశ్, హరిక్రిష్ణ, ప్రసా ద్, రమేష్, పాల్గొన్నారు. పూసా లలోని భక్త మార్కండేయ ఆలయంలో నిర్వహించారు. నీలయ్య, భాస్కర్, పాల్గొన్నారు.

## 'లక్ష డప్పులు, వెయ్యి గొంతులు' విజయవంతం చేయండి



పెద్దపల్లిలో పోస్టర్ ఆవిష్కరణ, గోదావరిఖనిలో న్యాయవాదుల ర్యాలీ

కళ్యాణ్‌నగర్/కోల్‌సిటీ, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): వెయ్యి గొంతులు, లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శనివారం మాదిగ లాయర్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గోదావరిఖని కోర్టు నుంచి డప్పులతో ప్రెస్‌క్లబ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అధ్యక్షుడు జూపాక వెంకటి మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఎస్సీ రిజర్వేషన్ ఫలాలు, ఎస్సీలలో ఉండే 59ఉప కులాలకు రిజర్వేషన్లు అందాలని 30 సంవత్సరాలుగా మంద కృష్ణమాదిగ పోరాటం చేస్తున్నారని చెప్పారు. సుప్రీం కోర్టు కూడా తీర్పునిచ్చిందని, దీనిని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలన్నారు. హైదరాబాద్‌లో ఈ నెల 7న తలపెట్టిన లక్ష డప్పులు, వెయ్యి గొంతుల కార్యక్రమానికి తరలిరావాలని పిలుపునిచ్చారు. న్యాయవాదులు సంజయ్‌కుమార్, రవి, అమరేందర్‌రావు, సంతోష్, పులిపాక రాజ్‌కుమార్, ఎంఆర్‌పీఎస్ నాయకులు ధర్మేందర్, పల్లె బాబు, రాజయ్య, దశరథం, జీవన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పెద్దపల్లిటౌన్, (ఆంధ్రజ్యోతి): ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేయాలనే డిమాండ్‌తో సామాజిక ఉద్యమ నేత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో లక్ష డప్పులు వేల గొంతుల పోస్టర్లను ఆవిష్కరించారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి నాయకులు మామిడిపల్లి బాపయ్య, మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయకుండా మాదిగ, ఎస్సీ కులాలకు తీరని ద్రోహం చేశారన్నారు. నాయకులు పెర్క శ్యామ్, అంబాల రాజేందర్, రామచంద్రం, చందు, నరేష్, సాగర్, సంతోష్, పాల్గొన్నారు.

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా సతీష్

ఎమ్మార్పీఎస్ పెద్దపల్లి మండల అధ్యక్షుడిగా దాసరి సతీష్‌ను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు మంథని చందు మాదిగ తెలిపారు. శనివారం నియామకపత్రం అందజేశారు.

**కాల్వశ్రీరాంపూర్, (ఆంధ్రజ్యోతి):** హైదరాబాద్‌లో ఈనెల 7న నిర్వహించే లక్షడప్పులు, వేయిగొంతుకల సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అంబాల రాజేందర్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో వాల్‌పోస్టర్ విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించే సభకు భారీగా తరలి రావాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. తూండ్ల రాజయ్య, బుర్ర తిరుపతి, సిరికొండ కొమురయ్య, కన్నూరి రాజన్న, పులి రాజు, మొగిలి, ఉన్నారు.